**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10-05-2018.**

# <u>బాలుని హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2016వ సంవత్సరంలో **క్రైం.నెం.234/2016 సెక్షన్ 302, 201 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులేన మహారాష్ట్రాకు చెందిన 1) రాజు రావత్ (28), 2) రేఖా కేవత్(24) ఈ రోజు అనగా ది.10.05.2018న 13వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు నిందితులకు జీవిత ఖైదు విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే..కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.17.10.2016వ తేది ఉదయం 11.00 గంటలకు ఫిర్యాది రాచకొండ సుబ్రహ్మణ్యం వి.ఆర్.ఓ గొడవర్రు ఇచ్చిన సమాచారం మేరకు మహారాష్ట్రాకు చెందిన రేఖా కేవత్ మొదటి భర్తకు పుట్టిన మగ బిడ్డ పేరు కునాల్ రెండున్నర సంవత్సరాలు వారియెక్క సహజీవనానికి అడ్డుగా ఉన్నాడని అతనిని తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆ పసికందును అతన తల్లి మరియు రాజు రవత్‌లు కలసి చంపి ఆ పసికందును గోశాల కట్టమీద పడవేయడం జరిగింది. ఈ క్రమంలో వి.ఆర్.ఓ గొడవర్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.శ్రీధర్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన మహారాష్ట్రాకు చెందిన 1) రాజు రావత్ (28), 2) రేఖా కేవత్(24)వారిపై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ ధరణికోట శ్రీనివాసరావు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, సి.ఎమ్.ఎస్ హెచ్.సి శ్రీ వై.పరమేశ్వర రావు, 12 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా వారిని విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, 13వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ ఎస్.శారధాదేవి గారు, ఈ రోజు అనగా ది.10.05.2018న నిందితులకు జీవిత ఖైదును విధించడం జరిగింది.

---xx---